క్లుప్తంగా

యువత క్రీడల్లో రాణించాలి



ట్రోఫీ అందజేస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ టూటౌన్: యువత క్రీడా పోటీల్లో రాణించాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యువత నచ్చిన క్రీడా పోటీల్లో పాల్గొనాలని, జయాపజయాలతో సంబంధం లేకుండా క్రీడలు ఆడాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగాల అనిల్ రెడ్డి, ఆమంచి రాజలింగం, ఏర్పుల శ్రవణ్‌కుమార్, కిరణ్‌రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కులగణనతో బీసీలకు న్యాయం

మర్రిగూడ: రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపడతామని ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం వల్ల బీసీలకు న్యాయం జరుగుతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. అసెంబ్లీలో కులగణన తీర్మానాన్ని ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. అసెంబ్లీలో కులగణన తీర్మానం ఆమోదించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దోమల వెంకటయ్య, ముద్దం శ్రీనివాస్‌గౌడ్, పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, కాసర్ల అంజయ్య, శ్రీను, మల్లేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

55 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నకిరేకల్: మండలంలోని చందుపట్ల గ్రామంలో ఓ ఇంట్లో డంప్ చేస్తున్న 55 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. వివరాలు.. నకిరేకల్ మండలం తాటికల్‌కు చెందిన ఇద్దరు, కట్టంగూరు మండలం బొల్లేపల్లికి చెందిన ఒకవ్యక్తి కలిసి నకిరేకల్ మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఈక్రమంలో చందుపట్ల గ్రామంలో ఓ ఇంట్లో 55 క్వింటాళ్ల రేషన్ బియ్యం డంప్ చేస్తుండగా నకిరేకల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వారి నుంచి ఒక కారు, మినీ వ్యాన్, మూడుసెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుధీర్‌కుమార్ తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తి పోలీసులకు అప్పగింత

నల్లగొండ క్రైం : బిహార్‌కు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో ఆదివారం నల్లగొండ పట్టణంలోని సుందరయ్య కాలనీకి చెందిన ప్రజలు పట్టుకుని నల్లగొండ రూరల్ పోలీసులకు అప్పగించారు.. వివరాలు సుందరయ్య కాలనీలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ప్రధాన రోడ్డుపై వెళ్తుండగా కాలనీ వాసులు పట్టుకుని 100 నంబర్‌కు ఫోన్ చేసి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన పోలీసులు అతడిని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. బిహార్ నుంచి ఉపాధి కోసం వచ్చానని తెలుగు సరిగా రాదని ఆ వ్యక్తి పోలీసులకు తెలిపాడు. అతడి వద్ద మొబైల్ ఫోన్ కూడా లేదని, ఉపాధి కోసం వచ్చాడని, పిల్లల్ని పట్టుకుపోయే వ్యక్తిగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఎస్ఐ శివకుమార్ పేర్కొన్నారు.

పంట కాల్వ పూడికతీత



పూడిక తీయిస్తున్న రైతులు

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టు ప్రధాన కాల్వలతోపాటూ పంట కాల్వలు పూర్తిగా పూడికతో నిండి ఉండడంతో ఆయకట్టుకు సరిపడా సాగునీరు అందడంలేదు. దీంతో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని ఆయకట్టు రైతులు పలుమార్లు సంబంధిత మండల అధికారులకు విన్నవించారు. కానీ ఇప్పటి వరకు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులే ముందుకు వచ్చారు. ఆయకట్టు కింద పంటలు ఎండుతుండడంతో రైతులు సొంతంగా రూ.20 వేలు ఖర్చుపెట్టి ఆదివారం పంటకాల్వ పూడికతీత పనులు చేపట్టారు.

ఎల్‌ఓసీ అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన మన్నె భీమారెడ్డి చికిత్స నిమిత్తం రూ. 2.75లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ముద్దంగుల నర్సింహ, అంతంటి ధనరాజ్, మన్నె నర్సింహ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యర్థాలతో వాహనదారుల అవస్థలు

- రోడ్డు వెంట పారబోస్తున్న ఫంక్షన్ హాల్స్, చికెన్ దుకాణాల నిర్వాహకులు
- గుంపులుగా చేరుతున్న వీధి కుక్కలు
- రోడ్డుపై వెళ్లే వారిపై దాడి



శాలిగౌరారం - నకిరేకల్ ప్రధాన రోడ్డు వెంట ఉన్న చెత్తకుప్పలు

శాలిగౌరారం : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఇళ్లలోని చెత్తను డంపింగ్ కేంద్రానికి తరలిస్తోంది. కానీ కొంతమంది నిర్లక్ష్యంతో రోడ్లవెంట చెత్తకుప్పలు వేస్తుండడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండల కేంద్రంలోని నకిరేకల్ రోడ్డువెంట చెత్తను కుప్పలుగా వేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

చికెన్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకుల నిర్లక్ష్యం..

శాలిగౌరారం గ్రామపంచాయతీకి సంబంధించిన చెత్త డంపింగ్ యార్డు తిరుమలరాయునిగూడెం, ఆకారం గ్రామాల శివారులో గల గండికుంట వద్ద ఉంది. మండల కేంద్రం నుంచి డంపింగ్ యార్డు సుమారు రెండున్నర కిలోమీటర్లు ఉండడంతో మండల కేంద్రంలోని చికెన్, మటన్ దుకాణదారుల తోపాటూ ఫంక్షన్‌హాల్ నిర్వాహకులు వ్యర్థాలను గ్రామపంచాయతీ చెత్త డంపింగ్ యార్డుకు తరలించకుండా గ్రామ శివారులో శాలిగౌరారం-నకిరేకల్ రోడ్డువెంట వేస్తున్నారు. దీంతో శాలిగౌరారం, అడ్లూరు గ్రామాలకు చెందిన వీధి కుక్కలు మాంసపు వ్యర్థాల కోసం గుంపులుగా చెత్తకుప్పల వద్దకు చేరుకుని మాంసపు వ్యర్థాల కోసం పోటీపడి కరుచుకుంటున్నాయి.

వాహనదారులపై వీధి కుక్కల దాడులు..

వీధి కుక్కలు రోడ్డునపోయే పశువులు, గొర్రెలు, మేకలపైనే కాకుండా ద్విచక్ర వాహనదారులపై కూడా దాడులు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఓ గొర్రెల పెంపకందారుడికి చెందిన రెండు పొట్టేళ్లను చెత్తకుప్పల వద్ద ఉన్న వీధి కుక్కలు దాడిచేసి చంపేశాయి. అదేవిధంగా పశువులు, దూడలపై కూడా దాడులు చేసి కరిచిన సంఘటనలు ఉన్నాయి. కుక్కలు దాడులు చేస్తుండడంతో వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణించే క్రమంలో భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మాంసం దుకాణాల యజమానులపై, ఫంక్షన్‌హాల్స్ నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రెండు గొర్రె పొట్టేళ్లను కుక్కలు చంపేశాయి



నాకున్న కొద్దిపాటి భూమితోపాటూ అడ్లూరుకు చెందిన ఓ రైతు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ గొర్రెల పెంపకంతో జీవనోపాధి పొందుతున్నాం. గొర్రెలను మేపుతుండగా రోడ్డు పక్కన పోసిన చెత్తకుప్పల వద్ద ఉన్న వీధికుక్కలు గొర్రెల మందపై దాడి చేసి రెండు పొట్టేళ్లను చంపివేశాయి. దీంతో రూ.30 వేల నష్టం జరిగింది.

– నోముల మల్లయ్య, మార్కెట్ కాలనీ శాలిగౌరారం

వాహనదారులను కుక్కలు కరుస్తున్నాయి



శాలిగౌరారం–నకిరేకల్ ప్రధాన రోడ్డువెంట మాంసం వ్యర్థాలు వేస్తుండడంతో వీధి కుక్కలకు అడ్డాగా మారింది. కుక్కలు పరస్పరం దాడులు చేసుకుంటూ రోడ్డున వెళ్లే వాహనదారులను కరుస్తున్నాయి. రాత్రి వేళల్లో ద్విచక్రవాహనంపై వెళ్లేటప్పుడు చెత్తకుప్పల వద్దకు రాగానే భయమేస్తోంది. రోడ్డువెంట చెత్తకుప్పలు నిల్వలేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– నిమ్మల నవీన్, శాలిగౌరారం

అభయాంజనేయస్వామి ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని పాత బస్తీ అభయాంజనేయస్వామి ఆలయానికి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆదివారం రూ.11 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

91 చెక్కు అందజేస్తున్న గుత్తా అమిత్ రెడ్డి

మంత్రి కోమటిరెడ్డి రూ.10 లక్షల విరాళం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని హనుమాన్‌నగర్ భక్తాంజనేయ స్వామి ఆలయానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.10 లక్షల విరాళం అందించారు. ఇటీవల ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్న మంత్రి గుడి నిర్మాణానికి రూ. 25 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ ద్వారా ఆదివారం రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో ప్రతిష్ఠించిన 18 అడుగుల ఏకశిలా విగ్రహాన్ని మంత్రి కోమటిరెడ్డి ఇప్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బైరగోని రాజయ్యగౌడ్, వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, మద్ది శ్రీను, మామిడి కార్తీక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



నకిరేకల్ : బోనాలతో వెళ్తున్న మహిళలు

నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ గ్రామంలో బొడ్రాయి, కోట మైసమ్మ, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి మూడు బోనాల చొప్పున డప్పుచప్పుళ్లతో తీసుకువచ్చి సమర్పించారు. ప్రాత కాల పూజలు, యంత్ర స్థాపన విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు కనులపండువగా సాగాయి. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ద్దైద రవీందర్, మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్‌లు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహణ కమిటీ ప్రతినిధులు యానాల కృష్ణారెడ్డి, యానాల మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, యానాల రజినీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కనగల్: మండల పరిధిలోని చినమాదారం గ్రామంలో గల కుమ్మరిగూడెంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి, గణపతి, నవగ్రహ, సుబ్రహ్మణ్య, రేణుక ఎల్లమ్మ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం కొనసాగాయి. నేడు విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కనుల పండువగా నిర్వహించనున్నట్లు ఎంపీటీసీ మల్లికంటి రాజు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పాల్గొన్న డాక్టర్లు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నల్లగొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 300 మంది రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు కోడె శశాంక్, కన్నా రవిశంకర్, వై.శశీంద్ర, చెరుకూరి సాయిమౌనిక, కడిమి సాయిలావణ్య, బచ్చు రాజేంద్రప్రసాద్, వేమవరపు మహేష్ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టును సద్వినియోగం చేసుకోవాలి



నల్లగొండటౌన్: మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండటౌన్: టాలెంట్ టెస్టును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టాలెంట్ టెస్టుకు సంబంధించిన ప్రశ్నపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు మానసిక ఒత్తిడి దూరమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, గౌతమి మోడల్ విద్యా సంస్థల చైర్మన్ రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, స్పందన, శిరీష, శ్రీధర్, కల్పన, రాధిక, అంజలి, బిందు మాధవి, దేవి, రేణుకలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను టీఎస్ యూటీఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కుకుడాల గోవర్ధన్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ నిర్వహణ ద్వారా విద్యార్థులకు వార్షిక పరీక్షల భయం పోతుందన్నారు. చిట్యాల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జిట్ట సురేష్, వడ్డెగాని మహేష్, మేడి రాజు, శ్యామ్, గిరి, ప్రసాద్, సురేష్, శ్రీను పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయించరూ..



చండూరు మండలంలోని చామలపల్లి గ్రామానికి వెళ్లే రహదారి

చండూరు : మండలంలోని గుండ్రపల్లి నుంచి చామలపల్లికి వెళ్లే దారి అస్తవ్యస్తంగా మారింది. గతుకుల రోడ్డుపై ప్రతిరోజు ఏదో ఒక చిన్న ప్రమాదం జరుగుతూనే ఉంది. చండూరు నుంచి గుర్రంపోడుకు, దేవరకొండకు ఇక్కడి నుంచే దగ్గరి మార్గం కావడంతో వందలాది వాహనాలు ఈ దారి గుండా ప్రయాణిస్తుంటాయి. గతంలో కురిసిన వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి కంకర తేలి, గుంతలతో రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే రాత్రివేళల్లో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు కూడా ఈ దారి గుండా ప్రయాణిస్తున్నాయి. ఈ రోడ్డును వెడల్పు చేయాల్సిన అవసరం కూడా ఉంది. గతంలో కొంతమంది గుండ్రపల్లి రైతులు ఈ రోడ్డుకు మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నారు. అయితే కొద్ది కాలానికి రోడ్డు మళ్లీ పూర్వస్థితికి వచ్చిందని పిట్టల వెంకటరమణారెడ్డి అనే రైతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

లయన్స్ క్లబ్ సభ్యులకు అవార్డులు



అశోక్ రెడ్డిని సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

నల్లగొండటౌన్: సామాజిక సేవ చేసిన పలువురు లయన్స్ క్లబ్ సభ్యులకు రీజనల్ చైర్మన్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిని భీమయ్య హాజరై మాట్లాడుతూ ఏడు నెలల కాలంలో క్లబ్‌లు నిర్వహించిన కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందించాలనే ఉద్దేశంతో తీగల మోహన్‌రావు ఆధ్వర్యంలో అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రీజనల్ చైర్మన్ అశోక్‌రెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో జయరాజ్, లయన్స్ క్లబ్ మల్టిపుల్ చైర్ పర్సన్ తీగల మోహన్‌రావు, నేతి రఘుపతి, సీహెచ్ శివప్రసాద్, కేవీ. ప్రసాద్, మిర్యాల యాదగిరి, యారాల ప్రభాకర్‌రెడ్డి, దశరథ, సతీష్ కుమార్ కోడె, ఎల్వీ కుమార్, వీరవెల్లి సత్యనారాయణ, గట్టుపల్లి రవీందర్‌రెడ్డి, చారి పాల్గొన్నారు.

అయోధ్యకు తరలిన బీజేపీ నాయకులు



మర్రిగూడ: దామెరభీమనపల్లి గ్రామంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చిట్యాల : అయోధ్యకు వెళ్తున్న బీజేపీ నాయకులు

చిట్యాల: మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కర సేవకులు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరి రైల్వేస్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో అయోధ్య శ్రీరాముడి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు కర సేవకులు మాట్లాడుతూ అయోధ్యలో 1992లో కరసేవకు వెళ్లిన అనంతరం ఇప్పుడు రామ మందిరం నిర్మాణం పూర్తయిన అనంతరం శ్రీరాముడి దర్శనానికి వెళుతున్నామన్నారు. అయోధ్యకు వెళ్లిన వారిలో కన్నెబోయిన మహాలింగం, గట్టోజు నరేంద్రచారి, బొడ్డుపల్లి శ్రీనివాస్, గంజి సత్యనారాయణ, అంతటి నాగరాజు, కప్పల శేఖర్, మునుకుంట్ల లింగయ్య, జింకల స్వామి, శ్రీశైలం ఉన్నారు.

మర్రిగూడ: మండలంలోని పలు గ్రామాల నుంచి రామభక్తులు ఆదివారం అయోధ్యకు బయలుదేరారు. అంతకుముందు మర్రిగూడ మండలంలోని దామెరభీమనపల్లి గ్రామంలో గల శ్రీఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కిశోర్, శ్రీనివాస్‌రావు, రాజేందర్‌నాయక్, పంగా యాదయ్య ఉన్నారు.

డాక్టర్ నిర్లక్ష్యం.. రోగులకు అందని వైద్యం !

- విధులకు సక్రమంగా రాని అమ్మనబోలు హోమియోపతి వైద్యురాలు
- మందులు అందజేస్తున్న కాంపౌండర్
- ఇబ్బందులు పడుతున్న రోగులు



అమ్మనబోలు హోమియోపతి వైద్యశాల

నార్కట్‌పల్లి : హోమియోపతి వైద్యానికి ప్రస్తుతం ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. అయితే ఆస్పత్రికి వైద్యులు సక్రమంగా రాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నార్కట్‌పల్లి మండలంలో కేవలం అమ్మనబోలు గ్రామంలోనే ప్రభుత్వ హోమి యోపతి వైద్యశాల ఉంది. ఆ వైద్యశాల డాక్టర్ సక్రమంగా విధులకు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ వైద్యశాలకు నార్కట్‌పల్లి మండల ప్రజలతోపాటు రామన్నపేట, మోత్కూర్, వలిగొండ, కట్టంగూర్ మండలాల నుంచి సైతం ప్రతిరోజు అనేక మంది రోగులు వైద్యానికి వచ్చేవారు. గతంలో మంచి ఆదరణ ఉన్న ఈ ఆస్పత్రిలో డాక్టర్ సక్రమంగా రాకపోవడంతో రోగుల సంఖ్య తగ్గింది.

కాంపౌండర్ విధులు

ప్రస్తుతం అమ్మనబోలు ఆస్పత్రిలోని కాంపౌండరే డాక్టర్‌గా వ్యవహరిస్తూ ఆస్పత్రికి వచ్చిన రోగులకు తనకు తెలిసిన వైద్యాన్ని చేస్తున్నారు. డాక్టర్ సక్రమంగా రాకపోవడంతో రోగులకు సరియైన వైద్యం అందడం లేదు. సంబంధిత జిల్లాస్థాయి అధికారులు పరిశీలించి డాక్టర్ సక్రమంగా విధులకు వచ్చేలా చూడాలని, లేదా నూతన డాక్టర్‌ను అమ్మనబోలు ఆస్పత్రికి కేటాయించాలి రోగులు, గ్రామస్తులు కోరుతున్నారు.

తగిన చికిత్స అందడం లేదు



డాక్టర్ ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు. ఈ ఆస్పత్రికి దాదాపు 40 కిలోమీటర్ల వరకు మరో హోమియోపతి ఆస్పత్రి లేదు. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు తగిన చికిత్స అందడం లేదు. నల్లగొండలోని ఆస్పత్రికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్ సక్రమంగా విధులకు రాకపోవడంతో అటెండర్ మందులు ఇస్తున్నారు. డాక్టర్ సక్రమంగా విధులకు వచ్చేలా సంబంధిత జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. ఈ ప్రాంత ప్రజలకు హోమియోపతి వైద్యంపై ఎక్కువ నమ్మకం ఉంది.

– బొడిగె భరత్, మాజీ వార్డు సభ్యుడు, అమ్మనబోలు

పోస్టర్ ఆవిష్కరణ

శాలిగౌరారం: మండలంలోని భైరవునిబండ గ్రామంలో గల శ్రీగంగాభవాని సమేత శ్రీఉమామహేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలు మార్చి 7 నుంచి 11 వరకు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆదివారం తిరుమలగిరిలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దండ యాదగిరిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, షేక్ గౌస్, వాడపల్లి లతీఫ్, రాజు, సూరారం సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

కనగల్: మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామ పంచాయతీ ఆవాసం బొమ్మెపల్లి గ్రామానికి చెందిన దాసరి లక్ష్మమ్మ శనివారం చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకుంటున్న క్రమంలో నల్లగొండ పట్టణంలో టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బాధిత కుటుంబానికి పంపిన రూ.లక్ష నగదును ఆదివారం మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు చిర్రబోయిన యాదయ్య, బోగరి రాంబాబు, నల్లబోతు శ్రీను, గుండెబోయిన రమేష్, రాములు ఉన్నారు.

నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం



ఇప్పలగూడెంలో సీసీ రోడ్డుపై తేలిన కంకర



సీసీరోడ్డుపై ఏర్పడిన గుంతలు

కేతేపల్లి: మండలంలోని ఇప్పలగూడెం నాలుగో వార్డులో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించకపోవడంతో రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగా మారింది. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో కాంట్రాక్టర్ రోడ్డును నాసిరకంగా నిర్మించారు. నిర్ణీత మోతాదులో సిమెంట్ కలపకపోవడంతో రోడ్డుపై కంకర, ఇసుక తేలింది. రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డంతా కంకర పరిచినట్లు ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కనగల్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



చిట్యాల: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు జెడ్పీహెచ్ఎస్ 1992–93 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమకు ఆనాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులు కుమారస్వామి, అమరేందర్‌రెడ్డి, బ్రహ్మాచారిలకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. అనంతరం తమతో కలిసి చదువుకుని ఇటీవల మృతిచెందిన మేడి యాదయ్య కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కావలి శ్రీనివాస్, గోలి మల్లేష్, అంతటి శ్రీను, రాంబాబు, సాయి కుమార్, భాస్కర్, వెంకటేష్, ఎల్లయ్య, శేఖర్, కృష్ణారెడ్డి, రాజు, గోపాల్, సునిత, పద్మ, నిర్మల, సులోచన, కస్తూరి, జంగమ్మ, జ్యోతి, విజయ పాల్గొన్నారు.

జి. యడవల్లిలో..

కనగల్: మండల పరిధిలోని జి.యడవల్లి ఉన్నత పాఠశాలలో 1992–93 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకరికొకరు యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏమిరెడ్డి భూపాల్‌రెడ్డి, దోటి కిషన్‌ప్రసాద్, ఉమాపతి, రాధ, కారింగు సైదులు, శ్రీను, మునీర్, విజయ, కోయ వెంకట్‌రెడ్డి, కారింగు పురుషోత్తం, కోయ శ్రీనివాస్‌రెడ్డి, గంజి సత్యం, సుంకిరెడ్డి వేమారెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, తలారి రవీందర్, వై జనార్దన్‌రెడ్డి, పంతంగి సైదులు, సత్తయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.